https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 323 సోమవారం 9-2-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా? అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను... మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి

## బీఆర్ఎస్‌ను ఇకనుంచి ఇలాగే పిలుస్తాం..

**ఫోన్లు ట్యాప్ చేసి.. వ్యాపారులను బెదిరించారు**

**ఆ పార్టీ ఖాతాలోకి 1500 కోట్లు ఎలా?.. జిల్లాల రద్దు.. కొత్త జిల్లాలు ఏర్పాటు ఉండవు**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్ట్ చేసేవరకు కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావే**

**సోనియా, రాహుల్‌ను వేధిస్తున్న మోదీ, ఈడీ.. ఆ ముగ్గుర్ని ఎందుకు విచారించడం లేదు?**

**కేసీఆర్, మోదీని చూసి ఓటేసి మోసపోవద్దు.. సింగరేణి బోర్డుపై బీఆర్ఎ?సది దుష్ప్రచారం**

**కార్మికులకు నష్టం కలిగించే పనులు చేయం.. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు**

**కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు.. భూపాలపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**సీఎంతో మంత్రులు భట్టి, పొంగులేటి భేటీ.. మునిసిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై చర్చ**



**వరంగల్, ఫిబ్రవరి 8:**
బీఆర్ఎస్ చేసేవన్నీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీని ఇక నుంచి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి అని పిలుస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారుల నుంచి మొదలుకొని అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని, అందులోని సమాచారం ఆధారంగా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ట్యాపింగ్ రికార్డుల్లో వ్యాపారుల మాటలు విని.. వారిని బెదిరించి భూములను రాయించుకున్నారని, తక్కువ ధరకు కొట్టేశారని తెలిపారు. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్వయంగా ఈ విషయం చెప్పారన్నారు. బీఆర్ఎస్ అకౌంట్‌లోని రూ.1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలు ఊరికే పోవని, పాపాల ఊబిలో బీఆర్ఎస్ కూరుకుపోతుందని ధ్వజమెత్తారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన 'ప్రజాపాలన– ప్రగతి బాట' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్, బీజేపీ వేరు కాదని, ఒకే నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని అన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలను రద్దు చేస్తామంటూ కొందరు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం అపోహలు సృష్టిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ జిల్లానూ రద్దు చేయబోమని, కొత్త జిల్లాల ఏర్పాటు కూడా ఉండదని స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లాతో సహా ఏ ఒక్క జిల్లా ఎక్కడికీ పోదన్నారు. ఎప్పుడైనా జిల్లాల పునర్విభజనపై నిర్ణయం తీసుకోవాలనుకుంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి, శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తరువాతే ఆలోచన చేస్తామని ప్రకటించారు.

**నేను అందరివాడిని..**

తనను ఏ సామాజికవర్గం వారు ఆ సామాజికవర్గం బిడ్డగా చూసుకోవడం సంతోషంగా ఉందని, తాను అందరివాడినని సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా, కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని, కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "అరెస్ట్ చేయడానికి నేనేమైనా సీఎంనా? అని కిషన్‌రెడ్డి అంటున్నారు. అయితే.. రూ.వేల కోట్ల ఆస్తులను దానం చేసిన మోతీలాల్ నెహ్రూ, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల వారసత్వం నుంచి వచ్చిన సోనియా, రాహుల్‌గాంధీలను నకిలీ కేసులతో సీబీఐ, ఈడీ.. ఢిల్లీ గల్లీలో తిప్పి ఇబ్బందులకు గురిచేయడం లేదా? గాంధీ కుటుంబానికి మానసిక క్షోభ కలిగించిన వారికి ఉసురు తగులుతుంది. గాంధీ కుటుంబపై ఈడీ, సీబీఐ ఉపయోగిస్తున్నప్పుడు.. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఎవరు అడ్డుపడుతున్నారు? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసేవరకు కిషన్‌రెడ్డిని కల్వకుంట్ల కిషన్‌రావు అనే పిలుస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందుకు కట్టించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, రూ.వేల కోట్ల వ్యాపారాలు వచ్చాయని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రెండో విడత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం: కేటీఆర్



**నర్సంపేట ఫిబ్రవరి 8**
రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగట?్రది భస్మాసుర హస్తమని ధ్వజమెత్తారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, వికారాబాద్ జిల్లా తాండూరులో మునిసిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా, హనుమకొండ జిల్లా బాలసముద్రంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగట?్రకు ఈ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. యూరియా కోసం, రైతుబంధు డబ్బుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా రేవంత్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. గల్లీలో మాటలు మాట్లాడుతూ ఢిల్లీకి మూటలు మోయడమే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణలో రెండేళ్లుగా అవినీతి, అరాచక పరిపాలన కొనసాగుతోందని, ఓ నేరగాడు ముఖ్యమంత్రి అయితే పర్యవసానాలు ఎలా ఉంటాయనడానికి ఉదాహరణ తాజాగా ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం సంభవించడమేనని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఘటనపై కేంద్రం వెంటనే స్పందించి విశ్రాంత జడ్జి , ఫోరెన్సిక్ నిపుణులతో కమిటీని నియమించి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## దోచుకున్న బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలి?!

### వైరా సభలో నిలదీసిన డిప్యూటీ సీఎం భట్టి

**వైరా, ఫిబ్రవరి 8 ఐ**
ప్రతిపక్ష బీఆర్ఎసపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నందుకు వారికి ఓటేయాలా.. ప్రజలందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు ఓటేయాలా? అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఒక్కరికి ఇల్లు గానీ, ఇళ్ల స్థలం గానీ ఇవ్వలేదని బీఆర్ఎసపై భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బీఆర్ఎస్ పాలన చాలునని, వారి పరిపాలన ముగిసిపోయిందన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతీ పైసా పోగుచేసి, పేదలకు పంచుతామని అన్నారు. పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు.

## సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి

- అప్పుడు ఆ పురస్కారానికే ప్రతిష
- వివాదాల్లేని ఉమ్మడి పౌరస్మృతి అవసరం
- బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి
- ఆదేశిస్తే దిగిపోతా: మోహన్ భాగవత్



ముంబై, ఫిబ్రవరి 8: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలం టారని, సంఘ్ ఆదేశిస్తే తప్పుకుంటానని చెప్పారు. అయితే తనను సంఘ్ కొనసాగాలని చెప్పిందన్నారు. ముంబైలో జరిగిన సంఘ్ శతాబ్ధి ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ–సంఘ్ పరివార్‌లో రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాగవత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదాల్లేకుండా ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలని భాగవత్ అన్నారు. మెజార్టీ, మైనార్టీ లేదని, అంతా ఒకటే సమాజమన్నారు. ముస్లిం, క్రైస్తవ సమాజాలతో పరస్పర విశ్వాసం, స్నేహంతో చర్చలు సాగాలన్నారు. జనాభా అసంతులనకు మతమార్పిళ్లు, అక్రమ చొరబాట్లు, జననాల రేటు తగ్గడం కారణమని చెప్పారు. కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని, అయితే ఇది ఆయా కుటుంబాల ఇష్టాన్ని బట్టి ఉంటుందన్నారు.

## గొగోయ్ దంపతులు పాకిస్థాన్ ఏజెంట్లు

### అసోం కాంగ్రెస్ చీఫ్‌పై సీఎం హిమంత శర్మ తీవ్ర ఆరోపణలు



**గువాహటి, ఫిబ్రవరి 8:**
త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఈశాన్య రాష్ట్రం అస్సాంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ ఆరోపణలు దేశ సరిహద్దులు దాటాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్, ఆయన భార్య ఎలిజబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్ ఏజెంట్లు అని సీఎం హిమంత బిశ్వ శర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. కోల్‌బర్న్ కార్యకలాపాలపై దర్యాప్తు జరిపేందుకు అస్సాం ప్రభుత్వం నియమించిన సిట్ ఇచ్చిన నివేదికలోని అంశాలను ఆదివారం ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. భారత్‌కు చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని కోల్‌బర్న్ పాకిస్థాన్‌కు చేరవేసినట్లు సిట్ విచారణలో తేలిందని తెలిపారు. 'కోల్‌బర్న్ భారత్‌కు రాకముందు లీడ్ పాకిస్థాన్ అనే సంస్థలో పాకిస్థాన్‌లో పనిచేశారు. ఆ సంస్థకు నాయకత్వం వహిస్తున్న అలీ తౌఖీర్ షేక్ అనే వ్యక్తి పాక్ ప్రణాళికా సంఘం మాజీ సలహాదారు. ఆ దేశ గూఢచార సంస్థ ఐఎ?సఐతో అతనికి సంబంధాలున్నాయి. అలాంటి వ్యక్తితో గౌరవ్ గొగోయ్, ఆయన భార్యకు లోతైన సంబంధాలు ఉన్నాయని తేలింది. కోల్‌బర్న్ లీడ్ ఇండియా సంస్థకు బదిలీ అయ్యి భారత్‌కు వచ్చారు. అప్పుడు కూడా ఆమె షేక్ నుంచి జీతం తీసుకున్నారు. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)కుచెందిన సున్నితమైన సమాచారం ఉన్న 45 పేజీల రిపోర్టును ఆమె షేక్‌కు పంపారు. గౌరవ్ గొగోయ్ కూడా 2013లో అత్యంత రహస్యంగా పాకిస్థాన్‌లో 10 రోజులు పర్యటించారు. ఈ కేసు దేశ భద్రతకు సంబంధించినది కాబట్టి దీనిని కేంద్ర సంస్థలే దర్యాప్తు చేయాలి.

### తమిళంపై ఉమ్మడి ప్రేమ

## ఇరుదేశాలను కలుపుతోంది

### మలేషియాలో ప్రధాని మోదీ వ్యాఖ్య

కౌలాలంపూర్, ఫిబ్రవరి 8:



"ఉగ్రవాదం విషయంలో మా వైఖరి స్పష్టంగా ఉంది. ఇందులో ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదు. రాజీపడే ప్రసక్తే లేదు" అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి కోసం చేసే అన్ని ప్రయత్నాలకు భారత్ నిరంతరం మద్దతిస్తుందని స్పష్టం చేశారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయ్యారు. ఈ చర్చల అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాద నిరోధం, నిఘా సమాచారాన్ని పంచుకోవడం, సముద్ర భద్రత తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేస్తామని, అదే సమయంలో రక్షణ సహకారాన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కృత్రిమ మేధస్సు, డిజిటల్ టెక్నాలజీలు, ఆరోగ్య సంరక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తామని ప్రకటించారు. మలేషియాతో భారత్‌కు చాలా ప్రత్యేకమైన అనుబంధం ఉందన్నారు. భారతీయ మూలాలున్న జనాభా పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశం మలేషియా అని చెప్పారు.

## మార్చి 31 నాటికి..నక్సల్స్ రహిత దేశంగా భారత్

**- కేంద్ర హోంమంత్రి అమిత్ షా - రాయ్‌పూర్‌లో అధికారులతో సమీక్ష**



న్యూఢిల్లీ, రాయ్‌పూర్, ఫిబ్రవరి 8
రానున్న మార్చి 31కల్లా భారత్ నక్సల్స్ రహిత దేశంగా మారబోతోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. మరికొద్ది వారాల్లో గడువు ముగియనుండడంతో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లపై ఛత్తీసగఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతా బలగాలను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ, సీఆర్‌పీఎఫ్, బీఎ?సఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఛత్తీసగఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా విధ్వంసకర కమ్యూనిస్టు సిద్ధాంతం దేశానికి ఇక ఎంతమాత్రం అవసరం లేదని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లు తమ ఆయుధాలను వీడాలని కోరారు. నవా రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఒక కాంక్లేవ్‌లో మాట్లాడుతూ ఈమేరకు పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పాలన ఉన్నచోట అభివృద్ధి ఉండదన్నారు. ప్రజాస్వామ్యంలో ఆ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలో వారి పాలన ముగిసిందన్నారు. కేరళలో ఉన్నా అక్కడా తిరువనంతపురం నుంచి మార్పు మొదలైందని పేర్కొన్నారు.

## క్యాతనపల్లిలో పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ ఎన్నికల ప్రచారం..



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 08, (మన సమాజం):** మరో రెండు రోజుల్లో క్యాతనపల్లి మున్సిపాలిటీ లో జరిగే ఎన్నికల్లో బాగంగా పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ 3,4,7,8,10, 18, 19,20,21,22 వార్డులలో పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, చెన్నూరులో మంత్రి వివేక్ వెంకటస్వామి అధికారంలోకి వచ్చిన తర్వాతనే క్యాతనపల్లిలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగాయని పేర్కొన్నారు. సింగరేణిలో కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పార్టీ అభ్యర్థులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రఫేల్‌పై అమెరికా పట్టు

**కీలక విడిభాగాల సరఫరా సంస్థ అమెరికన్ కంపెనీ హస్తగతం**

**రఫేల్ ఫైటర్ల విక్రయాలు, నిర్వహణలో ఇకపై అమెరికా ప్రభావం!?**

**114 రఫేల్ ఫైటర్లను కొనుగోలు చేయనున్న భారత్**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఫ్రాన్స్ కిరీటంలో కలికి తురాయిగా పేరుపొందిన రఫేల్ యుద్ధ విమానాల వ్యవహారం అమెరికా చేతుల్లోకి వెళ్లిపోతోంది! దీనితో ఇకపై రఫేల్ ఫైటర్ల విక్రయాలు, ఇప్పటికే వివిధ దేశాలకు విక్రయించిన వాటి నిర్వహణపై ప్రభావం పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా 114 రఫేల్ ఫైటర్ల కొనుగోలు కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలపై ప్రభావం పడవచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఫ్రాన్స్‌కు చెంది దసో ఏవియేషన్ సంస్థ రఫేల్ ఫైటర్లను అభివృద్ధి చేసింది. వీటికి అవసరమైన కీలక విడిభాగాలు, పరికరాలను ఫ్రాన్స్‌కు చెందిన ఎల్‌ఎంబీ ఏరోస్పేస్ సంస్థ సరఫరా చేస్తోంది. తాజాగా ఎల్‌ఎంబీ ఏరోస్పేస్ సంస్థను అమెరికాకు చెందిన లోయర్ గ్రూప్ కొనుగోలు చేసింది. సాధారణంగా అమెరికన్ రక్షణ సంస్థలన్నీ ఆ దేశ 'ఇంటర్నేషనల్ ట్రాఫిక్ ఇన్ ఆర్మ్స్ రెగ్యులేషన్స్ (ఐటీఏఆర్)' పరిధిలోకి వస్తాయి. దాని ప్రకారం.. అమెరికా ఆంక్షలు ఉన్న దేశాలకు, ఆంక్షలున్న దేశాల నుంచి రక్షణ ఉత్పత్తులు కొనుగోలు చేసే దేశాలకు.. అమెరికన్ సంస్థల నుంచి ఎలాంటి రక్షణ ఉత్పత్తులు, పరికరాలను, సాంకేతికతలను అందించడానికి వీలుండదు. ఇప్పుడు ఎల్‌ఎంబీ ఏరోస్పేస్ అమెరికన్ సంస్థ చేతుల్లోకి రావడంతో.. అది విడిభాగాలు, పరికరాలు సరఫరా చేసే దసో ఏవియేషన్ కూడా 'ఐటీఏఆర్' పరిధిలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. అదే జరిగితే రఫేల్ ఫైటర్లను కొన్న, కొనుగోలు చేయాలని చూసే దేశాలపై ప్రభావం తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఉదాహరణకు నాటో దేశమైన తుర్కియే. గతంలో అమెరికా ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేసిన ఎఫ్-35 ఫైటర్ల ప్రాజెక్టులో భాగస్వామిగా ఉండేది. కానీ తుర్కియే రష్యా నుంచి ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థను కొనుగోలు చేసిందని.. ఎఫ్-35 ప్రాజెక్టు నుంచి అమెరికా వెళ్లగొట్టింది. ఇక ఫ్రాన్స్, స్వీడన్ నుంచి యుద్ధ విమానాలు ఏవైనా కొనుగోలు చేస్తే.. నోరాడ్ (ఉత్తర అమెరికా ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్)లో కెనడా భాగసామ్యం దెబ్బతింటుందని ఆ దేశాన్ని ఇటీవలే ట్రంప్ హెచ్చరించారు.

**భారత్‌పై ప్రభావం ఉంటుందా?**

అమెరికా ఆంక్షలేవీ వర్తించకపోవడం, మెరుగైన సామర్థ్యం ఉండటంతో చాలా దేశాలు రఫేల్ విమానాల కొనుగోలుపై దృష్టిపెట్టాయి. భారత్ కూడా ఇప్పటికే 36?డఫైటర్లను కొనుగోలు చేసింది. నావికాదళం కోసం 26 రఫేల్-ఎం ఫైటర్లకు ఆర్డర్ చేసింది. త్వరలోనే వాటి సరఫరా ప్రారంభం కావాల్సి ఉంది. మరో 114 రఫేల్ ఫైటర్ల కొనుగోలు కోసం భారత్ గతంలోనే ఫ్రాన్స్, దసో ఏవియేషన్‌తో అవగాహన ఒప్పం దం కుదుర్చుకుంది. వచ్చే వారం జరగనున్న కేంద్ర రక్షణ ఉత్పత్తుల సేకరణ మండలి (డీఏసీ) భేటీలో దీనిపై చర్చించి ఆమోదించనున్నారు. ఈ నెల మూడో వారంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ భారత్‌లో పర్యటిస్తుండటంతో.. రఫేల్ ఫైటర్ల కొనుగోలుపై తుది ఒప్పందం జరిగే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో దసో ఏవియేషన్ అమెరికా 'ఐటీఏఆర్' పరిధిలోకి వస్తుందనే అంశం చర్చనీయాంశంగా మారిం ది. ఎందుకంటే అమెరికా ఆంక్షలు ఉన్న రష్యాతో భారత్‌కు బలమైన రక్షణ సంబంధాలు ఉన్నాయి. భారత్ వద్ద ఇప్పటికే రష్యా ఎస్-400 వ్యవస్థలు ఉన్నాయి. ఆధునిక ఎస్-500 క్షిపణి రక్షణ వ్యవస్థను, ఎస్‌యూ-57 ఐదోతరం ఫైటర్లను కూడా కొనుగోలు చేయడానికి మన దేశం ఆసక్తి చూపుతోంది. ఈ క్రమంలో రఫేల్ ఫైటర్ల కొనుగోలు అంశంలో అమెరికా ఎలా వ్యవహరిస్తుందన్నది తేలాల్సి ఉంది.

## అధికారపార్టీ కొంపముంచిన

# అధికారుల తీరు..

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివక్ష

**- తలపట్టుకుంటున్న మంత్రి గడ్డం వివేక్**



**చెన్నూరు ఫిబ్రవరి 08(మన సమాజం)** ప్రజల పట్ల ప్రభుత్వ అధికారులు వ్యవహారిస్తున్న తీరు అధికారపార్టీ పాలిట శాపమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైసలిస్తేనే ఫైలు ముందుకు కదిలించే రెవెన్యూ అధికారులు, ఇందిరమ్మ ఇళ్లను ఇష్టానుసారంగా అనర్హులకు కట్టబెట్టిన పంచాయతీ అధికారులు, ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తీరుపై స్వయంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి బహిరంగ ప్రకటనలు చేస్తున్నారే తప్ప విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై, మామూళ్ళకై ప్రజలను పట్టి పీడించుకు తింటున్న అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని, తద్వారా ప్రభుత్వంపై ప్రజలకు వివక్ష నెలకొనగా నేడు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీ గెలుపే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అధికారం చేతుల్లో ఉండి కూడా తీవ్రంగా శ్రమిస్తూ తలపట్టుకునే దుస్థితి నెలకొంటుందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రి లెటర్ ప్యాడ్ తో వెళ్లినా అధికారులు పట్టించుకోకపోవడం, ఓ రెవెన్యూ అధికారి స్థానికంగా తిష్టవేసి రియల్ వ్యాపారులకు కొమ్ము కాయడం, ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం వంటి తప్పిదాలు స్థానిక ఎన్నికల్లోనూ ఆశించిన ఫలితాలు రాలేదని, చెన్నూరు మున్సిపల్ ఎన్నికల్లో పద్దెనిమిది వార్డులకు గానూ కనీసం ఎనిమిది సీట్లైనా గెలవాలనే లక్ష్యం ఆశలు ఆవిరయ్యేలా ఉన్నాయని, రానున్న రోజుల్లో అయినా నియోజకవర్గంలోని ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారి సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం అధికారులపై మంత్రి తగు చర్యలు తీసుకుంటే ఆశించిన ఫలితాలు వస్తాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలకు చేరువవుతున్న కారు..

**ప్రచారంలో దూసుకుపోతున్న కారు పార్టీ అభ్యర్థులు..**






**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 08, (మన సమాజం):** గత అసెంబ్లీ ఎన్నికల్లో ఢీలా పడ్డా కారు 11వ తేదీన క్యాతనపల్లి మున్సిపాలిటీలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలకు చేరువవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకపోవడమే ప్రజల్లో అసహనం వ్యక్తం చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అమలు చేయని హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతుంది కారు. ప్రచార హోరు కారు జోరు అన్నట్లుగా ఉంది క్యాతనపల్లిలో ప్రస్తుత పరిస్థితి. ఆదివారం మున్సిపల్ ఎన్నికలో బాగంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ 14, 15, 22 వార్డులలో బిఆర్ఎస్, సిపిఐ కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనులకు ప్రస్తుత ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని హేళన చేశారు. రాబోయే రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు శూన్యమని, 11 వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బారీ మెజార్టీతో గెలిపిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కోట్ల రూపాయల నిధులతో మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో అభ్యర్థులు కొప్పి రాజశేఖర్, ఆర్నె సతీష్, మిట్టపల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి

**- అప్పుడు ఆ పురస్కారానికే ప్రతిష్ఠ - వివాదాల్లేని ఉమ్మడి పౌరస్మృతి అవసరం**

**- బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి - నాకు 75 ఏళ్లు నిండాయి.. అయినా పదవిలో కొనసాగాలని సంఘ్ చెప్పింది**

**- ఆదేశిస్తే దిగిపోతా: మోహన్ భాగవత్**

ముంబై, ఫిబ్రవరి 8: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలం టారని, సంఘ్ ఆదేశిస్తే తప్పుకుంటానని చెప్పారు. అయితే తనను సంఘ్ కొనసాగాలని చెప్పిందన్నారు. ముంబైలో జరిగిన సంఘ్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ-సంఘ్ పరివార్‌లో రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాగవత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**మెజారిటీ, మైనారిటీ లేదు.. అంతా ఒకటే**

అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదాల్లేకుండా ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలని భాగవత్ అన్నారు. మెజార్టీ, మైనార్టీ లేదని, అంతా ఒకటే సమాజమన్నారు. ముస్లిం, క్రైస్తవ సమాజాలతో పరస్పర విశ్వాసం, స్నేహంతో చర్చలు సాగాలన్నారు. జనాభా అసంతులనకు మతమార్పిళ్లు, అక్రమ చొరబాట్లు, జననాల రేటు తగ్గడం కారణమని చెప్పారు. కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని, అయితే ఇది ఆయా కుటుంబాల ఇష్టాన్ని బట్టి ఉంటుందన్నారు. ప్రలోభాలతో పాటు బలవంతంగా మతం మారిన వారిని తిరిగి హిందూమతంలోకి తీసుకువచ్చేందుకు ఘర్ వాపసీ సరైన పరిష్కారమని చెప్పారు. దేశంలో ప్రస్తుతం కులాన్ని రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ కులం వారైనా సంఘ్ చీఫ్ కావొచ్చని భాగవత్ స్పష్టం చేశారు. వందేళ్ల ఆర్ఎ?సఎస్ యువ సంస్థ అని చెబుతూ, కార్యకర్తల సగటు వయసు 28అని, 25కు తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో 1.25కోట్ల మంది హిందువులు ఐకమత్యంతో పోరాడాలని సూచించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ చెప్పారు. ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్ మండిపడింది. సావర్కర్‌కు ఏ ప్రాతిపదికన



భారతరత్న ఇవ్వాలని ప్రశ్నించింది.

### నుమోనియా బారిన పడిన చిన్నారుల్లో

## కనిపించే లక్షణాలు ఇవే..



ప్రపంచ వ్యాప్తంగా, భారతదేశంలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు న్యుమోనియా అనే ప్రాణాంతక ఇన్ఫెక్షన్ ను ఎదుర్కొంటున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. ఇది దాదాపు 30 మిలియన్ల మంది పిల్లలను ప్రభావితం చేస్తుందని గణంకాలు చెబుతున్నాయి. ఈ ఇన్ఫెక్షన్ కూడా అధిక మరణాల రేటును కలిగి ఉంది. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలలో 14 శాతం మంది మరణాన్ని ఎదుర్కోవచ్చు. బ్యాక్టీరియా, వైరస్ లు ఈ న్యుమోనియాకు ప్రధాన కారణాలు. న్యుమోనియా కారణంగా ఊపిరితిత్తులు బలహీనపడడంతో పాటు మొత్తం రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. కనుక పిల్లలల్లో న్యుమోనియాను ముందుగానే గుర్తించడం అవసరం.

**కఫంతో కూడిన దగ్గు..**

న్యుమోనియా లక్షణాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స ఇవ్వడం వల్ల పిల్లలల్లో మరణాల రేటును కూడా తగ్గించవచ్చు. న్యుమోనియా బారిన పడినప్పుడు పిల్లలల్లో కొన్ని సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చాలా మంది గుర్తించరు. సాధారణ జలుబు, దగ్గుగా భావిస్తూ ఉంటారు. కనుక పిల్లల్లో న్యుమోనియా లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. నిరంతరం పొడి దగ్గు రావడం లేదా క?ఫంతో కూడిన దగ్గు రావడం శరీరంలో న్యుమోనియా ఉందని చెప్పడానికి ఒక సంకేతం. ఈ దగ్గు ఊపిరితిత్తుల్లో వాపు , అవి శ్లేష్మం లేదా ద్రవంతో నిండడం వల్ల వస్తుంది. ఈ శ్లేష్మాన్ని లేదా ద్రవాన్ని బయటకు పంపడానికి పిల్లలకు దగ్గు వస్తుంది. సాధారణ దగ్గులా కాకుండా న్యుమోనియా వల్ల వచ్చే దగ్గు బొంగురుగా ఉంటుంది, తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. న్యుమోనియా ముఖ్య లక్షణాల్లో వేగంగా శ్వాస తీసుకోవడం కూడా ఒకటి.

**శరీర ఉష్ణోగ్రతలో మార్పులు..**

ఊపిరితిత్తుల్లో ద్రవం పేరుకు పోవడం వల్ల ఆక్సిజ?న్ సరఫరాలో ఇబ్బందులు త?లెత్తుతాయి. పిల్ల?ల ఛాతిని చూసి ఈ ల?క్ష?ణాన్ని గమనించాలి. వైద్యులు కూడా ఎక్కువగా పిల్ల?ల ఛాతిని గమనించి న్యుమోనియాను గుర్తిస్తారు. న్యుమోనియా ఉన్న పిల్ల?ల?ల్లో ఛాతి నొప్పి లేదా ఛాతిలో అసౌక?ర్యం ఉంటుంది. ఊపిరితిత్తులు వాటి ప?నుల?ను స?రిగ్గా నిర్వ?హించ?క?పోవ?డం వ?ల్ల ఈ అసౌక?ర్యం తలెత్తుతుంది. శ్వాస తీసుకోవడానికి ప్ర?య?త్నించిన?ప్పుడు ఈ అసౌక?ర్యం లేదా నొప్పి మ?రింత తీవ్ర?త?రం అవుతుంది. వైద్యులు ఛాతి ఎక్స్ రేను బ?ట్టి కూడా న్యుమోనియాను నిర్ధారిస్తారు. మ?నం ఏదైనా ఇన్ఫెక్ష?న్ కు గురి అయిన?ప్పుడు స?హ?జంగానే శ?రీరం జ్వ?రాన్ని అభివృద్ది చేస్తుంది. చ?లి, జ్వ?రం అనేది సాధార?ణ ఇన్ఫెక్ష?న్ కు గుర్తులు. పిల్ల?ల శ?రీరం బ్యాక్టీరియా లేదా వైర?స్ ల?ను చంప?డానికి శ?రీర ఉష్ణోగ్ర?త?ను పెంచ?డం వ?ల్ల ఇది జ?రుగుతుంది. ఇన్ఫెక్ష?న్ ను స?మ?ర్థ?వంతంగా ఎదుర్కోవడానికి శ?రీరం అధిక ఉష్ణోగ్ర?త?ను చేరుకునే క్ర?మంలో చ?లి అభివృద్ధి అవుతుంది. చ?లితో అధిక జ్వ?రంతో బాధ?ప?డుతుంటే వారిలో తీవ్రమైన ఇన్ఫెక్షన్ ఉందని వారికి తక్షణ వైద్యం అవసరమని అర్థం.

**ఆక?లి ఉండదు..**

ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలు చలితో, జ్వరంతో బాధపడుతుంటే వారిలో బ్యాక్టీరియల్ న్యుమోనియా ఉందని అర్థం చేసుకోవాలి. అలాగే న్యుమోనియా ఉన్న పిల్లలల్లో అలసట, బలహీనత సర్వసాధారణం. ఇన్ఫెక్షన్ వల్ల పోరాడడం వల్ల శరీరం అలసిపోతుంది. వారి రోజువారీ కార్య?క?లాపాలు కూడా మంద?గిస్తాయి. చికిత్స అందిన త?రువాతే వారిలో శ?క్తి సామ?ర్థ్యాలు తిరిగి వ?స్తాయి. అదేవిధంగా న్యుమోనియా బారిన ప?డిన? పిల్ల?ల్లో ఆక?లి త?గ్గుతుంది. తిన?డానికి, తాగ?డానికి కూడా వారు నిరాక?రిస్తారు. ఇన్ఫెక్ష?న్ వల్ల, శ?రీరానికి ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గ?డం వ?ల్ల ఆక?లి త?గ్గుతుంది. న్యుమోనియాతో బాధ?ప?డే 60 శాతం మంది పిల్ల?ల్లో ఆకలిలేదని ఒక అధ్యయనంలో తేలింది. ఇక శరీరంలో ఆక్సిజన్ సరఫరా త?గ్గడం వ?ల్ల పెదవులు, గోర్లు నీలి రంగులోకి మార?తాయి. న్యుమోనియాను తెలియ?జేసే తీవ్ర?మైన ల?క్ష?ణాల్లో ఇది ఒక?టి. ఊపిరితిత్తుల్లో ద్రవం చేర?డం వ?ల్ల ఆక్సిజ?న్ స?ర?ఫ?రా త?గ్గుతుంది. దీంతో పెద?వులు, గోర్లు నీలంగా మార?తాయి. పిల్ల?ల్లో ఇటువంటి ల?క్ష?ణాలను గ?మ?నించిన వెంట?నే ఆసుప?త్రికి తీసుకెళ్లి తగిన చికిత్స అందించాలి. ఈ ల?క్షణాల?ను అస్స?లు నిర్ల?క్ష్యం చేయ?కూడదు. వీటిని నిర్ల?క్ష్యం చేయ?డం వ?ల్ల ప్రాణాల?కే

# విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్ బ్లాక్ (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్ సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్?తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళు లర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్ రెహమాన్‌కు జైశంకర్ అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్ కరచాలనం చూస్తే, క్షీణించిన భారత్–బంగ్లాదేశ్? ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్? లీగ్? (ఐపీఎల్?) ఫ్రాంచైజీ కోల్?కతా నైట్? రైడర్స్? (కేకేఆర్?)ను భారత్? క్రికెట్? నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్? ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్? ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్? రెహమాన్? తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్?లు భారత్?లో ఆడబోమని బంగ్లాదేశ్? క్రికెట్? బోర్డ్? ప్రకటించింది. సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో––అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్?ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్? ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసుకున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్? చేశాయి. కేకేఆర్?పై ఉత్తరప్రదేశ్?కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్? సోమ్? తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్? సూపర్?స్టార్? షారుఖ్? ఖాన్?ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్? రెహమాన్?తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్? ఖాన్?ను 'దేశ ద్రోహి' అని సంగీత్? సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్?కు షారుఖ్? ఖాన్? ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్? నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్? సోమ్? తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా! సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్? పరివార్? శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకోవల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్?తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా? రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్? భారతీయ 'సాఫ్ట్? పవర్?' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్? వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది– అంతర్జాతీయ క్రికెట్? మండలి ఛైర్మన్?గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్? జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్? మ్యాచ్? ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్? స్టార్? క్రికెటర్? కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్? అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్? ప్రపంచంలో తనకు లభించిన 'సూపర్? పవర్?' హోదాను భారత్? దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్? రెహమాన్?ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్? బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా వెన్వెంటనే తీసుకున్నది అనడంలో సందేహం లేదు. ఇది, మళ్లీ మనలను అసలు ప్రశ్న వద్దకు తీసుకువస్తుంది: భారత విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తున్నది ఎవరు? అనుభవజ్ఞులైన దౌత్య అధికారులా? కేంద్ర హోం మంత్రి, బీజేపీ సంఘ్? పరివార్? శ్రేణులా? కెరీర్? దౌత్యవేత్తలు తమ విధుల నిర్వహణలో తరచూ క్లిష్ట పరిస్థితుల నెదుర్కోవడం కద్దు. అయితే ఓర్పు, నేర్పుతో వారు ఆ అననుకూలతలను అధిగమించి, విస్తృత వ్యూహాత్మక లక్ష్యాల పరిధిలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారు. దౌత్యవేత్తలకు భిన్నంగా నాయకులు, వారి మద్దతుదారులు వ్యవహరిస్తారు. రాబోయే నెలల్లో అసోం, పశ్చిమ బెంగాల్?లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ దృష్ట్యా బంగ్లాదేశ్? వ్యతిరేక భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఓట్లను కైవసం చేసుకునే మార్గంగా వారు భావిస్తున్నారు. బంగ్లాదేశ్?లో హిందువులపై దాడులను వివేచనాయుతమైన దౌత్య విధానం తప్పక ఖండిస్తుంది. అయితే ఆ ఖండన మండనలు మీడియాలో పతాక శీర్షికలు కాకుండా సంయమనం పాటిస్తుంది. రాజకీయ పార్టీల నాయకులు అనుక్షణం వార్తల్లో ఉండేలా వ్యవహరిస్తారు. ఎన్నికలలో ప్రయోజనం పొందడమే లక్ష్యమైనప్పుడు అలా కాకుండా మరోలా వారు ఎందుకు వ్యవహరిస్తారు? పర్యవసానాల విషయం వారికి పట్టదు. ఢాకాతో స్నేహ వారధుల నిర్మాణానికి వారి వైఖరి తోడ్పడదు. పైగా మన పట్ల అపనమ్మకాన్ని పెంపొందిస్తుంది. ఆగ్రహాన్ని కలిగిస్తుంది. ఇప్పటికే క్లిష్టమైన పరిస్థితులను మరింత సంక్లిష్టం చేస్తుంది. బంగ్లాదేశ్?లోని ఇస్లామిక్? ఛాందసవాదులు మరింత తెంపరితనంతో వ్యవహరించేలా ప్రోద్బలిస్తుంది. క్రికెట్? ఆడేందుకు భారత్?కు రాకుండా, తమకు 'భద్ర'మైన మరో పొరుగుదేశం శ్రీలంకలో ఆడేందుకే బంగ్లాదేశ్? నిర్ణయం తీసుకున్న పక్షంలో అది మనకు ఎంతగా ఇబ్బంది కలిగిస్తుందో ఊహించండి. విదేశీ వ్యవహారాలలో పరిమిత ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తూ, తాత్కాలిక ప్రాతిపదికన తీసుకొంటున్న విధానపరమైన నిర్ణయాలు మనకు ప్రతికూలంగా పర్యవసిస్తున్నాయనే దానికి బంగ్లాదేశ్?తో బెడిసిన సంబంధాలు మాత్రమే ఏకైక నిదర్శనం కాదు. 2024లో మాల్దీవులతోనూ ఇలాంటి పరిస్థితే వాటిల్లింది. పూర్తిగా నివారింపదగిన పొట్లాటే అయినప్పటికీ, ఇరువైపులా కలహశీల ట్వీట్ల వెల్లువకు కారణమయింది. అంతిమంగా మన దౌత్య దురంధరులు వివేకవంతమైన నిర్ణయాలు తీసుకోవడంతో ఆ దౌత్య వివాదం ముగిసిపోయింది. గత ఏడాది మోదీ ప్రభుత్వం ఆపరేషన్? సిందూర్? సందర్భంగా విమానాశ్రయాల వ్యవహారాలకు సంబంధించి టర్కిష్? సంస్థ నొకదానికి భద్రతాపరమైన అనుమతులను ఉపసంహరించుకున్నది. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం అనివార్యమయిందని మోదీ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. గత వేసవిలో వాటిల్లిన యుద్ధంలో భారత్?కు వ్యతిరేకంగా పాకిస్థాన్?కు అంకారా మద్దతునిచ్చిందనే నెపంతో టర్కిష్? సంస్థకు అనుమతులను రద్దు చేశారు. ఇది ఉన్నపాటున తీసుకున్న నిర్ణయం. మన విదేశాంగ విధానం మరింత అర్థవంతమైనది అయివుంటే అంకారాతో దౌత్య ఘర్షణను నివారించి ఉండేది. 2020లో గల్వాన్? ఘర్షణలు చోటుచేసుకున్న వెన్వెంటనే బీజింగ్?కు వ్యతిరేకంగా న్యూఢిల్లీ చేపట్టిన చర్యలు సామాజిక మాధ్యమాల (బాధ్యతారహిత) యోధులు మన విదేశాంగ విధానాన్ని ప్రభావితం చేసిన తీరుకు స్పష్టమైన నిదర్శనమనడంలో సందేహం లేదు. గల్వాన్? ఘర్షణల కారణంగా టిక్?––టాక్?పై నిషేధం విధించారు. చైనా సరుకులను బాయ్?కాట్? చేయాలని సంఘ్? పరివార్? శ్రేణులు పదే పదే డిమాండ్? చేశాయి. సరిహద్దుల్లో ఘర్షణలు మరింతగా పెచ్చరిల్లిపోయేలా మోదీ సర్కార్? తక్షణమే తగు చర్యలు చేపట్టాలనీ డిమాండ్? చేశాయి. ఆ చర్యలు ఎంతగా తీసుకున్నా విస్తరణవాద ఉన్మాదంలో ఉన్న చైనాను అవి ఎంతమాత్రం నిరోధించేవి కానే కావు. ఐదు సంవత్సరాల అనంతరం భారత పర్యటనకు వచ్చిన చైనా కమ్యూనిస్ట్? పార్టీ ప్రతినిధి బృందానికి బీజేపీ––ఆరెస్సెస్? నాయకత్వం ఆతిథ్యమిచ్చింది. మరి బీజింగ్? రాజకీయ శ్రేణులతో కాంగ్రెస్? పార్టీ చర్చలకు పూనుకున్నప్పుడు––జాతీయ ప్రయోజనాలను కాంగ్రెస్? పూర్తిగా ఉపేక్షిస్తోందని బీజేపీ శ్రేణులు గొంతులు చించుకున్నాయి, గుండెలు బాదుకున్నాయి. ఇప్పుడు తామే చైనా కమ్యూనిస్టులకు ఆతిథ్యమివ్వడం ఒక యథావిధి కార్యక్రమమని అంటున్నాయి. ఎంత నయవంచన!

# ఇలా..యుద్ధాలతో నశిస్తామా..

యుద్ధాలు లేకపోతే, ఉద్రిక్తతలు అంతరిస్తే ప్రపంచం ఎంతో అందంగా మారిపోతుంది, ఆర్థికంగా కళకళలాడుతుంది. ప్రపంచ జీడీపీ ఒక్కసారిగా అయిదు శాతం వరకూ ఎగబాకుతుంది. 2021లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం యుద్ధాలు, ఘర్షణలే లేకపోతే– కృత్రిమ మేధ (ఏఐ), బయోటెక్నాలజీ, ఇంధన రంగాలు చాలా ఏళ్లక్రితమే మానవాళికి అందుబాటులోకొచ్చేవి. ఆకలి, అనారోగ్యం, దారిద్ర్యం అంతమయ్యేవి. మానవజాతి ఇంకా ఎంతో ప్రగతి సాధించి, ఆనందదాయక ప్రపంచం ఏర్పడి ఉండేది. చరిత్రలో నమోదైన తొలి రాజ్య విస్తరణ యుద్ధం క్రీస్తు పూర్వం 336––323 మధ్య జరిగింది. వ్యూహం, ఎత్తుగడల్లో ఆరితేరిన అలెగ్జాండర్? సాగించిన యుద్ధమది. అతడిని గ్రీకువీరుడిగా, జగజ్జేతగా నిలబెట్టడానికి ఆ యుద్ధం తోడ్పడి ఉండొచ్చు గానీ, అందులో మరణించిన సైనికులు, ప్రజల సంఖ్య లక్షల్లో ఉండవచ్చని అంటారు. ఇక దానివల్ల వచ్చిపడిన కరువు కాటకాలు, అంటువ్యాధుల సంగతి చెప్పనవసరం లేదు. ప్రపంచ జనాభా అప్పటికి దాదాపు 10 కోట్లకు మించదు. చాలా సమాజాలు ఈ యుద్ధం తర్వాత నిర్మానుష్యంగా మారడం లేదా బానిసలుగా పరాయి దేశాలకు పోవడం జరిగాయంటే జన నష్టం ఎంతగా జరిగి ఉంటుందో ఊహించుకోవచ్చు. అటుతర్వాత ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేకానేక యుద్ధాలు, వాటి పర్యవసానాలు లక్షలమంది ఉసురుతీశాయి. ఆధునిక ప్రపంచానికి పూర్వదశలో 1618––1648 మధ్య యూరప్?లో మూడు దశాబ్దాలపాటు సాగిన నిరంతరాయ యుద్ధాలు దాదాపు 80 లక్షల మందిని బలిగొన్నాయి. ఇందులో ఆ యుద్ధాలు తెచ్చిన కరువు, వ్యాధుల కారణంగా అకాల మరణం చెందిన వారు కూడా ఉన్నారు. అప్పటికి ప్రపంచ జనాభా దాదాపు 60 కోట్లు. ఇక ఇరవయ్యో శతాబ్దానికి వస్తే––యుద్ధతంత్రం, మారణాయుధాల విన్యాసం కొత్త పోకడలు పోయాయి. మొదటి ప్రపంచయుద్ధ సమయానికి ప్రపంచ జనాభా 200 కోట్లయితే, ఆ యుద్ధంలో దాదాపు 2 కోట్లమంది మరణించారు. రెండో ప్రపంచ యుద్ధం వల్ల సాగిన నరమేధంతోపాటు అది సృష్టించిన కరువు కాటకాలు, విరుచుకుపడిన వ్యాధుల వల్ల మృతి చెందినవారి సంఖ్య 8.5 కోట్లు! ఇది చరిత్రలో నమోదైన అతిపెద్ద ఉత్పాతం. ప్రస్తుతం సాగుతున్న రష్యా––ఉక్రెయిన్? యుద్ధంలో ఇప్పటికే లక్షలాది మంది మరణించారు. గాజాలో ఇజ్రాయెల్? జన హననం, ఇతరేతర యుద్ధాలు ఈ సంఖ్యను మరిన్ని లక్షలకు పెంచాయి. వరుస యుద్ధాలు, ఘర్షణలు మానవ జీవితాన్ని ఇక్కట్లపాలు చేస్తూ, కోలుకోలేని నష్టాలు కలగజేస్తున్నాయి. సాధించుకున్న అభివృద్ధినంతా నీరుగారుస్తూ దశాబ్దాలూ, శతాబ్దాలూ వెనక్కి తీసుకెళ్తున్నాయి. చరిత్ర నేర్పిన గుణపాఠాలు ఈ పరీక్షా సమయంలో సమష్టితత్వాన్ని బోధిస్తున్నాయి. యుద్ధాల పర్యవసానంగా కలిగే నష్టాలను కనిష్ఠ స్థాయిలో ఉంచాలని, ప్రపంచ పౌరుల రక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరుతున్నాయి. విని, జీవితాలను నిలబెట్టుకోవడమా విస్మరించి నశించిపోవడమా అన్నది తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ధరిత్రి చరిత్రలో ఇంతవరకూ అయిదుసార్లు జీవుల సమూల నిర్మూలనలు జరిగాయంటారు. వాటిని 'బిగ్? ఫైవ్?'గా పిలుస్తారు. తొలిసారి 44.4 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 36 కోట్ల సంవత్సరాల క్రితం, ఆ తర్వాత 25 కోట్ల సంవత్సరాల క్రితం, దరిమిలా 20 కోట్ల సంవత్సరాల క్రితం, మరలా 6.6 కోట్ల సంవత్సరాల క్రితం డైనోసార్ల వంటి అభివృద్ధి చెందిన జీవులు సమూలంగా అంతరించాయని ఆ సిద్ధాంతం చెబుతోంది.



### స్విమ్మింగ్ షూట్ కోసం నీళ్లలోనే

# ఉండిపోయా

**రాజాసాబ్ సినిమాపై మాళవికా మోహనన్**

సినీ ప్రియులకు పెద్ద పండగ సంక్రాంతి ఈ యేడాది 'ది రాజాసాబ్'తో మొదలుకానుంది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల కానుంది. ఇప్పటికే పాటలు, ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేయగా తాజాగా మాళవికా మోహనన్ కొన్ని విషయాలు పంచుకున్నారు. 'నటీనటుల మధ్య సన్నివేశాలు బాగా రావాలంటే కెమిస్ట్రీ ముఖ్యం. ఈ చిత్రంలో ప్రభాస్‌కు, నాకు మధ్య చాలా సన్నివేశాలు ఉన్నాయి. ఇందులో నాది నిడివి ఎక్కువ ఉన్న పాత్ర. నా సోలో సీన్ ఒకదాన్ని మూడు రోజులు పెద్ద స్విమ్మింగ్‌పూల్‌లో షూట్ చేశారు. ఆ మూడు రోజులు దాదాపు రోజుకు 10 గంటలు నీళ్లలోనే ఉండాల్సి వచ్చింది. నామీద మొసలి దాడి చేస్తున్నట్లు నటించాల్సిన సీన్. ఒకవైపు చలికి చర్మం మొత్తం మొద్దుబారిపోతున్న ఫీలింగ్ కలిగేది. అదే సమయంలో మొసలి దాడి చేస్తున్నట్లు ఎక్స్‌ప్రెషన్స్ పెట్టాలన్నారు. ఆ నీళ్లు కూడా దారుణంగా ఉన్నాయి. అందరూ అందులోకి దిగి షూట్ చేస్తున్నారు. పెయింట్, కెమికల్స్, వాడిపారేసిన వస్తువులు అన్నీ అందులో ఉన్నాయి. ఆ నీటిలోనే 3 రోజులు షూట్ చేశాం. అదొక వింత అనుభవం' అని మాళవికా మోహనన్ అన్నారు. ఇకపోతే హారర్ ఫాంటసీ కామెడీ చిత్రంగా 'రాజాసాబ్' రానుంది. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదని దర్శకుడు మారుతి తెలిపారు. 15 ఏళ్ల తర్వాత ఆడియన్స్ వింటేజ్ ప్రభాస్‌ను చూస్తారని చెప్పారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కనిపించనున్నారు. సంజయ్‌దత్, బొమన్ ఇరాని, జరీనా వహబ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

### ఎన్టీఆర్ లెవల్‌కు తగ్గట్లుగా

# ప్రశాంత్ నీల్ ప్లాన్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ హీరోగా సినిమా చేస్తున్నాడు అనగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అందుకే ఈ మూవీకి సంబంధించిన చిన్న అప్‌డేట్ బయటకు వచ్చినా క్షణాల్లోనే వైరల్ అవుతోంది. ఈ సినిమాను పూర్తిగా ఇంటర్నేషనల్ లెవల్లో తెరకెక్కించాలని ప్రశాంత్ నీల్ గట్టిగా నిర్ణయించుకున్నారట. తన అభిమాన నటుడు అయిన ఎన్టీఆర్‌కు కెరీర్‌లో మరిచిపోలేని బ్లాక్‌బస్టర్ ఇవ్వాలనే లక్ష్యంతో ఆయన ఎక్కడా క్వాలిటీ విషయంలో కాంప్రమైజ్ కావడం లేదని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిన్న చిన్న డిటైలింగ్ వరకు కూడా పర్ఫెక్షన్ కావాలనే ఆలోచనతో ప్రతి సీన్‌ను తెరకెక్కిస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ కూడా దీనిని అత్యంత ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌గా తీసుకుంది. ఇటీవల నిర్మాత రవి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ సినిమాపై క్రేజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పే ఉదాహరణగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్ మొదలైంది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన పాత్రల మధ్య కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. అంతేకాదు, ఎన్టీఆర్‌తో ఒక పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌ను కూడా ఈ షెడ్యూల్‌లోనే తెరకెక్కించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ షెడ్యూల్ పూర్తయ్యాక ఎన్టీఆర్ మరోసారి విదేశాలకు వెళ్లనున్నారని తెలుస్తోంది. అక్కడ జరిగే షెడ్యూల్‌తో సినిమా టాకీ పార్ట్ దాదాపుగా పూర్తవుతుందని టాక్. గ్రాండ్ స్కేల్‌లో, భారీ యాక్షన్ ఎపిసోడ్‌లతో ఈ మూవీని ప్రేక్షకులకు ఓ విజువల్ ఫీస్ట్‌లా అందించేందుకు టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంటర్నేషనల్ లెవల్లో సెట్ అయ్యే కథకు ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారట. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ గత సినిమాల్లో హీరో ఎలివేషన్స్, మాస్ యాక్షన్‌కు పెద్ద పీట వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాలో కేవలం హీరోయిజం మాత్రమే కాకుండా బలమైన ఎమోషన్స్‌కు కూడా సమాన ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ నటనలోని ఎమోషనల్ డెప్త్‌ను కొత్త కోణంలో చూపించాలనే ప్రయత్నంలో ప్రశాంత్ నీల్ ఉన్నారు.



## అట్లీతో ముగింపు దశలో అల్లు మూవీ

**లోకేశ్ కనగరాజ్‌తో మరో మూవీకి బన్నీ ప్లాన్**



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్ ప్రస్తుతం దర్శకుడు అట్లీతో చేస్తున్న భారీ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌తో దేశవ్యాప్తంగా వార్తల్లో నిలుస్తున్నారు. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి విజువల్స్, హాలీవుడ్ టెక్నాలజీతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ ఏడాది దసరా కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో మేకర్స్ వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. బన్నీ మాస్ ఇమేజ్‌ను పూర్తిగా కొత్త కోణంలో చూపించబోతున్న ఈ కథ, అట్లీ మార్క్ ఎమోషన్‌తో పాటు గ్రాండ్ యాక్షన్‌ను కలబోస్తుందని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా పూర్తయ్యాక అల్లు అర్జున్ తదుపరి అడుగు ఏమిటన్నదే ఇప్పుడు ఇండస్ట్రీలో ప్రధాన చర్చగా మారింది. తాజా సమాచారం ప్రకారం, యూత్‌కి, మాస్‌కి కనెక్ట్ అయ్యే రియలిస్టిక్ గ్యాంగ్‌స్టర్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో బన్నీ సినిమా దాదాపు ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. అట్లీ మూవీ షూటింగ్ ఆగస్టు నాటికి ముగిస్తే, ఆ వెంటనే లోకేశ్ ప్రాజెక్ట్‌పై బన్నీ ఫోకస్ పెడతారని ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే అవకాశాలున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉండగా, అట్లీ?అల్లు అర్జున్ సినిమా డిజిటల్ హక్కులపై కూడా భారీ చర్చ నడుస్తోంది. ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ డిజిటల్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ భారీ ఆఫర్ పెట్టినట్లు సమాచారం. ఈ డీల్ విలువ వందల కోట్లలో ఉండొచ్చన్న ప్రచారం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రిలీజ్‌కు ముందే ఇలాంటి రేంజ్ బిజినెస్ జరగడం బన్నీ మార్కెట్ స్టామినాకు నిదర్శనంగా చెప్పుకుంటున్నారు.మరోవైపు, తన తాజా చిత్రం 'కూలీ'పై వచ్చిన విమర్శలపై దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇటీవల స్పందించారు. ప్రేక్షకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను సీరియస్‌గా తీసుకున్నానని, ఎక్కడ తడబడ్డామో విశ్లేషించుకున్నానని తెలిపారు. తదుపరి సినిమాల్లో మరింత బలమైన కంటెంట్‌తో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. దీంతో అల్లు అర్జున్‌తో ఆయన చేయబోయే సినిమా మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందన్న అంచనాలు మరింత పెరిగాయి. మొత్తానికి అట్లీతో ఒక గ్రాండ్ సైన్స్ ఫిక్షన్ విజన్, లోకేశ్ కనగరాజ్‌తో ఒక రఫ్ అండ్ రియల్ ప్రాజెక్ట్ ఈ రెండు కాంబినేషన్లతో అల్లు అర్జున్ పాన్ ఇండియా స్థాయిలో మరోసారి సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి

### లైన్ క్లియర్.. సాయిపల్లవి హిందీ

# డెబ్యూ సినిమా రిలీజ్‌పై క్లారిటీ..!

మూవీ లవర్స్‌కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ సాయిపల్లవి. ఈ కోలీవుడ్ అమ్మడు తెలుగు, తమిళం, మలయాళంలో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఇక హిందీలో కూడా సాయిపల్లవి తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అవుతుందని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తోన్న మేరే రహెూ సినిమాలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. తాజాగా కొత్త రిలీజ్ డేట్ ఫైనల్ చేశారన్న వార్త బయటకు వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మేరే రహెూ చిత్రాన్ని జులై రెండో వారంలో విడుదల చేయబోతున్నారట. రిలీజ్ డేట్‌పై మేకర్స్ రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి సాయిపల్లవి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హిందీ డెబ్యూ మూవీ ఈ ఏడాది సెకండాఫ్‌లో థియేటర్లలో సందడి చేయనుందన్న వార్తను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు, మూవీ లవర్స్. 2025లో తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సాయిపల్లవి. ఈ భామ ఖాతాలో మరో మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రామాయణ ఉంది. ఈ మూవీ రెండు పార్టులుగా రాబోతుంది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న మేరే రహెూ మూవీని సునీల్ పాండే డైరెక్ట్ చేస్తున్నాడు.